# ఏదినీతి?

—శ్రీదూరి వెంకట సీతారామమూర్తి

"ఏమైంది కరుణా"

కుర్చీని ఆమె దగ్గరగా లాక్కుని కూర్చున్నాను. ఆరు బయట చల్లగావుంది.

ఆకాశం మీద ఒక్క మబ్బుతునక కూడలేదు.

కరుణకి సాధారణంగా కోపంరాదు. వచ్చిందంటే మౌనవ్రతం పూనిందన్న మాటే!

ఆఫీసునుండి వచ్చే వేళకి నవ్వుతూ పలకరించడం, స్నానానికి నీళ్ళూ ఆ తర్వాత కాఫీ అందివ్వడం, విశేషాలడగడం, చెప్పడం ఆ తర్వాతే తన పనిలో నిమగ్నమవడం ఇదీ కరుణ రోజూ చేసే పని. కానీ యీరోజందుకు భిన్నంగా వుండటమే నన్నాశ్చర్య పరచిన విషయం.

కరుణ నెమ్మదిగా కనురెప్పలెత్తి నావంక చూసింది.

ఆ కళ్ళలో ఏదో బాధ!

"అటు...ఆ మొక్కల్ని చూడండి" అని తలదించేసుకుంది— మొక్కల్ని చూస్తే ఆశ్చర్య మనిపించింది.

నాలుగురకాల గులాబీ, ఐదారురకాల మందార, కనకాంబరం, ఎన్నోరకాల క్రోటన్సు, మల్లె ఇవేవీ వాటివాటి రూపాల్లో లేవు. ఆకులన్నీ దూసేసి మొగ్గలన్నీ తెంపేసి కాడలు మాత్రం పాతినట్లు వున్నాయి.

"ఎలా జరిగిందిదీ?"

"మధ్యాహ్నం మొద్దు నిద్రపోయాను. లేచి చూసేసర్కి మేకలు దిగవున్నాయి"

మొక్కల మీద ఆట్టె మమకారంలేని నాకక్కడ చాల బాధనిపించింది. వాటినిచూస్తుంటే మొక్కలను పసిపాపల్లా ప్రాణప్రదంగా చూసుకునే కరుణకెలా వుంటుందో వూహించాను. ఉదయంవరకూ ఆకుపచ్చని ఆకులతో, లేత చిగుళ్ళతో, మొగ్గలతో విడిన పువ్వులతో అందంగా వున్న మొక్కలు! ఎంతపనున్నా రెండుపూటలా వాటికి నీళ్ళుపోసి పిల్లలతో సమానంగా సంరక్షణ చేస్తుంది కరుణ.

మొగ్గ తొడిగినా పూవు పూసినా ఆశ్చర్యమే ఆనందమే ఆమెకు! మరి యిప్పటి యీ స్థితి చూస్తే బాధవెయ్యదూ?

"తప్పునాదే జాగ్రత్తగా కాపాడుకోలేనప్పుడు తెచ్చి పెంచుకోకూడదు" అనేసి లేచి, లోపలికి వెళ్ళిపోయింది కరుణ.

ఆకాశం వంకచూశాను. అప్పుడే ఎక్కడ్నించి జొరబడ్డాయోగాని రెండు మబ్బుతునకలు పులిని చూసి జడిసి పారిపోతున్న మేకల్లా జోరుజోరుగా పోతున్నాయి. బారులుగా పక్షులూ ఎగురుతున్నాయి. పడమటి ఆకాశంలోని ఎరుపురంగు యింకా పోలేదు

రోజు రోజుకీ వందలసంఖ్యలో పెరిగిపోతున్న జనాభాగల మహాపట్టణంలో ఓ చిన్న స్థలంలో ఓ చిన్న యిల్లు కట్టుకోడం జరిగిందీమధ్యే గాలి వెలుగూ చొరబడని గదులపెట్టె లాంటి అద్దెయిల్లు వదిలి వచ్చిన కొత్తలో కలుగులోంచి సువిశాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఎలుకలా ఎంత సంతోషం కలిగిందో!

చిన్న డాబాయిల్లు—డాబా ఎక్కితే ఆకాశము, సముద్రము దూరంగా కొండ కన్పిస్తాయి—ఇంటి చుట్టూ రా ప్రహరీ—ముందు వున్నంతలోనే విశాలమైన ఖాళీస్థలం.

"ముందువైపు యింతస్థలం వదిలేశారు. చక్కగా నాలుగ్గదు లేసుకుంటే అద్దెలొచ్చును గదా" అని యిల్లు చూసిన ప్రతివారూ అనడమే—

ఇంట్లో ముత్యాల్లాంటి పిల్లలూ. యింటిముందు చక్కని పూలతోట మనసుకి ఆనందాన్ని కలుగజేసినంతగా యీ గదులూ, అద్దెలూ ఆనందాన్నివ్వదని కరుణ అభిప్రాయం. అంచేతే ఎవరెన్ని సూచనలిచ్చినా పట్టించుకోక వున్నంతలోనే డబ్బు ఖర్చుపెట్టి మంచి మట్టి పోయించి జాతైన మొక్కలుకొని వేసింది.

"మొక్కలకు సంరక్షణ చేస్తున్నా, మంచి పుస్తకం చదువుతున్నా కలిగే ఆనందం చెప్పలేనిది" అంటుంది.

"ఇటు పారిజాతం, అటుగున్న మామిడీ నిలువెత్తున ఎదిగి పూలతోనూ కాయలతోనూ నిండివుంటే ఎంత బావుంటుందనీ" అని మురిసిపోతుంది.

కానీ యీరోజు జరిగిన యీ సంఘటన కరుణని ఎంత బాధపెట్టి వుంటుందో చెప్పలేనిదే. ఆమె కనుకొలుకుల్లోంచి నీళ్ళు బయటకు చిమ్మలేదంతే

చుట్టూ ప్రహరీ. ప్రహరీకి గేటు వున్నా ఉత్తరం వేపున్న గోడకి దగ్గరలో రాళ్ళగుట్ట వుండటంవల్ల మేకలు గోడమీంచి దిగటానికి వీలు కలిగింది— అదితప్ప మరో మార్గంలేదు మేకలు యింట్లో జొరబడ్డానికి.

పిల్లలిద్దరూ ఆటనించి వచ్చారు.

"ఈసారి రానీ. వెధవ మేకకి కాలు విరగ్గొట్టేస్తాను. మళ్ళీరాదు." అంటున్నాడు పెద్దవాడు. వాడిది కాస్త దుడుకు స్వభావం అన్నంతపనీ చేసేస్తాడుకూడ.

"పాపం అదేం చేసిందీ. నోరులేని జంతువు. దాన్ని మనింట్లోకి తోలేసిన మేకలకాపరిననాలి" అంటోంది కరుణ.

"అలాగైతే యీ మారొక మేకని పట్టుకుని కట్టేస్తేసరి. వాడేవస్తాడు పరుగెత్తుకుంటూ— పోలీసులకప్పజెప్పేస్తామంటే మరి యిటు పక్కకురాడు" అంటున్నాడు చిన్నవాడు.

మొత్తానికి అందరికీ బాధగానే వుంది మేకలు పూలమొక్కల్ని తినేసి నాశనం చేయడం. తల్లి బాధ చూసిన పిల్లలకి మేకల మీద కోపంగా

**ఆ రాత్రంతా మా యింట్లోనే వుందా మేకపిల్ల. దాని తాలూకు కాపరి ఎవడేనా వచ్చి అడుగుతాడేమోనని చూశాం. కానీ దానికోసం ఎవరూ రాలేదు. కాసిన్ని దడిపరకలూ, ఓ బాల్చీ నీళ్ళు దానిముందు పెట్టారుపిల్లలు.**

కూడ వుంది— కానీ ఎవ్వరూ ఏం చేయలేని పరిస్థితి.

ఆ రాత్రి—

పిల్లలిద్దరూ పడుకున్నాక గదిలోకొచ్చి మేను వాలుస్తూ, 'ఓ వింతైన వార్త విన్నానివాళ' అంది కరుణ.

పుస్తకంలోంచి తలెత్తి ఆమెవంక చూసేను.

"మాష్టారిగారమ్మాయి వర్ధని నెలతప్పిందట" అంది—

"ఎవరూ మాధవరావుగారి పెద్దమ్మాయే" అన్నాను ఆశ్చర్యంగా.

ఔనన్నట్లు తలూపింది కరుణ.

మాధవరావుగారిది సాంప్రదాయకమైన బ్రాహ్మణ కుటుంబం. హైస్కూల్లో తెలుగు మాష్టారిగా పనిచేసి రిటైరయ్యాడీమధ్యే— ముగ్గురు ఆడపిల్లలూ, చివరన ముగ్గురు మొగపిల్లలూనూ. పెద్దమ్మాయికీ బాల్య వివాహం. ఆ అమ్మాయి పెద్దపిల్ల అవకుండానె భర్త హరీమంటే అత్తింట ఆదరణకరువై పుట్టింటజేరింది. ఇప్పుడా అమ్మాయికి పాతికేళ్ళుంటాయి. ఇంటిపనంతా ఆమెదే. ఆ అమ్మాయి తర్వాత కమలకు ఇరవైయేళ్ళు. ఇంటర్ చదివి, పోస్టల్ డిపార్ట్మెంట్లో స్వంత తెలివితేటల్తో ఉద్యోగాన్ని సంపాదించుకుంది. ఇప్పుడా అమ్మాయే ఆ కుటుంబాన్ని యీడుస్తోంది. తర్వాత పిల్లలంతా చదువుల్లోనే వున్నారు.

"నెమ్మదస్తురాలూ, తల్లిదండ్రుల ఎడ భయ భక్తులు కలిగిన అమ్మాయే మరి—" అన్నాను వర్ధని గురించి ఆలోచిస్తూ— నాకు తెల్సినమటుకు ఆ అమ్మాయి అల్లరి చిల్లరిగా మాట్లాడ్డంగాని తిరగడంగాని నేను చూళ్ళేదు



"అందరూ అదే అనుకుంటున్నారు. కానీ మంచిగా వుంటూనే కొంపముంచింది. ఆ తల్లిదండ్రుల ఆవేదన చూడాలి. నాలుగైదు రోజుల్నించి అనుమానంగానే వుందిట. ఈ రోజు డాక్టరు అసలు విషయాన్ని తేల్చింది."

కరుణ నిద్రపోయినా ఆలోచనల్తో నాకు నిద్ర పట్టలేదు. అసలు కొంపముంచినంత తప్పుపని వర్ధని చెయ్యలేదేమోననిపించింది. ఏ సంసార సుఖమూఎరుగని ఆమె జీవితాన్ని సాంప్రదాయం కట్టుబాట్ల పేరిట మోడుచేయటం ఏం బాగు? అన్ని జీవులకూ గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో యీ'సెక్స్' సంబంధమైన సంతృప్తి కూడ అంతే అవసరమని ఎందుకు భావించరు వీళ్ళంతా?

సహజమైన ఆ అనుభవాన్ని ఆమె కోరుకోడం సాంప్రదాయ విరుద్ధమైన చర్యగా భావించడం ఎంతవరకూ సమంజసం?

ఎందుకో నాకు వర్ధని ఎడల జాలే కలిగింది.

* * *

రోజులు గడుస్తున్నాయి.

ఆ రోజు నేను ఆఫీసు నుండి వచ్చేసరికి వాకిట్లో హడావుడిగా వుంది. సన్నజాజి పందిరి రాటకు ఒక చిన్న మేకపిల్ల కట్టబడివుంది. దాని ముందు రాజ్యాన్ని జయించిన వీరుడిలా ఓ చిన్న వెదురుకర్రను పట్టుకుని నిల్చుని వున్నాడు మా పెద్దవాడు. ఆ చుట్టూ వాడివయసువాళ్ళే ఐదారుగురు పిల్లలు గుమిగూడి ఉన్నారు.

కరుణకూడ ఆ చోద్యాన్ని ఆనందంగానే చూస్తోంది.

"మళ్లీ యీరోజు కూడ దిగిందా మేక?" అడిగాను పరిస్థితిని అర్థం చేసుకుందికి ప్రయత్నిస్తూ.

"నెమ్మదిగా అంటారేమిటి? పసుపుమందార మొగ్గల్నీ, తెల్ల గులాబీ చిగురుల్నీ కూడ తినేసింది. నేను చూసేటప్పటికి. అప్పుడే వీడూ స్కూలునించి వస్తున్నాడేమో పట్టుకుని కట్టేసేడు వెధవది...ఒకంతట దొరికిందికాదు-"చెబుతోంది కరుణ. ఆమె ముఖంలో మునుపటి దిగులులేదు.

ఈ నెల్లాళ్లూ సంరక్షణచేసి ఆకాడల్ని మొక్కల్ని చేసింది-తీరా మొగ్గల్ని తొడిగేసరికి యీ ఉపద్రవం ముంచుకొచ్చింది. ఈమారు మా చిన్నవాడి సలహానే పాటించారు.

"కట్టేశాం నాన్నగారూ. వాడొస్తే బుద్ధి చెబుదాం" అంటున్నాడువాడు.

ఆ మేకపిల్లవంక చూశాను. చిన్నపిల్లే. ప్రకృతిలో దేవుడిచ్చిన ఆకులూ చిగుర్లూ తిన్నందుకే నాకీ శిక్షా? అన్నట్లు చూస్తోంది. మధ్య మధ్య 'మే...మే...!' అంటూ అరుస్తోంది. తల అటూ ఇటూ తిప్పుతూ తనవారెవరైనా వచ్చి రక్షిస్తారేమో నన్నట్టు చూస్తోంది. కట్టేసిన కాలును లాక్కుంటూ తాడును తెంపడానికి ప్రయత్నిస్తూంది.

కట్టేసింది చాలక, కదిల్తే కొడతాను'అన్నట్టు నిల్చున్నాడు మా పెద్దవాడు.

మందు —మల్లిక్






బాధ?

ఓ దేశనాయకుడు చనిపోయాడని తీవ్రంగా బాధపడిపోతున్నాడు, సూరి.

"ఎందుకురా అంత బాధపడతావు?" అడిగాడు స్నేహితుడు జగ్గు.

"ఏం లేదు, వేసవి సెలవుల్లో పోయాడని..." అసలు విషయం చెప్పాడు సూరి.

—ఎస్. సత్యనారాయణ (గడసాం)

ఏం జరుగుతుందో చూద్దామన్నట్లు నేను మాట్లాడకుండా లోపలికి నడిచాను.

ఆ రాత్రంతా మా యింట్లోనే వుందామేకపిల్ల. దాని తాలూకా కాపరి ఎవడేనా వచ్చి అడుగుతాడేమోనని ఎదురుచూశాం. కానీ దానికోసం ఎవరూ రాలేదు. కాసిన్ని గడ్డిపరకలూ, ఓబాల్చీ నీళ్ళూ దానిముందు పెట్టారు పిల్లలు. కానీ అది వాటివంకయినా చూళ్ళేదు. ముట్టుకోనూలేదు.

'నిరాహార దీక్షేమో. అదీ చూద్దాం'అన్నాడు పెద్దవాడు.

"కాదురా. పాపం బెంగపెట్టుకుందేమో" అని జాలిపడ్డాడు చిన్నవాడు.

"రేపటివరకూ చూద్దాం. ఎవరూ రాకపోతే వదిలేద్దాం" అంది కరుణ.

"కష్టపడి పట్టుకున్నది వదిలేయడానికా. వాడే వస్తాడు. అందాకా దీన్ని యిక్కడే వుంచుదాం. మన మొక్కల్ని ఎందుకు తినేయాలి" అంటున్నాడు పెద్దవాడు.

ఆ రాత్రి చాలసార్లు అరుస్తూనే వుందామేకపిల్ల.

మెలుకువ వచ్చి, అర్థరాత్రి అరుపు వినిపించకపోతే కట్టు తెంపుకుని పారిపోయిందేమోనని



**విటమిన్లు**

అది సైన్స్ క్లాసు.

విటమిన్ల గురించి చెబుతున్నారు మాస్టారు.

"పప్పులో ఏం వుంటాయిరా కృష్ణా?" అడిగారు.

"రాళ్ళండి..." చెప్పాడు కృష్ణ.

—కె. సుజాత (ముల్కలపల్లి)

---

చూశానొకమారు. కానీ భయపడిన విధంగా జరగ లేదు. అలసిపోయిన మేక పిల్ల రాయికానుకుని కూలబడివుంది.

అదే సమయంలో నా దృష్టి మాష్టారి యింటి వైపు మళ్ళింది. వర్ధని గదిలో లైటు వెలుగుతూనే వుంది. వర్ధనిదీ మేకపిల్ల పరిస్థితేనా అన్పించిందెందుకో!

ఉదయం ఎండెక్కి ఏడుగంటలకుగాని లేవని పిల్లలుకూడ తెల్లవారుజామునే లేచి మేకపిల్ల దగ్గరకు చేరేరు.

రాత్రంతా బెంగతో భయంభయంగా వుందేమో బాగా నీరసించి పోయిందామేకపిల్ల. దాని కళ్ళలో బెంగ, భయంతోపాటు నీళ్ళుకూడా చేరాయి. అది గమనించిన చిన్నవాడు "పాపం దానికి ఏడు పొస్తున్నట్లుందే అమ్మా వదిలేద్దామా?" అన్నాడు.

కరుణ మనసు కూడ జాలితో కరిగినట్టుంది.

"వదిలేద్దాంలే-కానీ ఎక్కడికి పోతుందదీ. దారి తెలియక తప్పిపోదూ. ఆ మేకల కాపరి వస్తే బాగుండిపోను" అంది సాలోచనగా.

రాత్రినించీ అది యేం తినలేదని అందరూ జాలిపడ్డారు. పచ్చగడ్డి నీళ్ళూ మళ్లీ దానిముందుంచారు.

ఆకలితో వున్న వాడికి అష్టావస్త్రాల గురించి చెప్పినట్టు బెంగతో వున్నదానికి తిండేం సయిస్తుందీ?

సాయంత్రం నేను ఆఫీసునుండి వచ్చేసరికి రాటకు ఉత్త తాడు మాత్రమే వుంది. మేకపిల్ల లేదు.

మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో రెండు మేక లొచ్చి గేటుముందు నిలబడి 'మేమే' అంటు అరిచాయట. అంతవరకూ దిగులుగా వున్న మేక పిల్ల చటుక్కున లేచి అరుస్తూ తాడు తెంచుకోడానికి ప్రయత్నించిందిట. వచ్చిన రెండు మేకలూ బలంగానే వున్నాయట. దీని కవి తల్లీ దండ్రీ కావొచ్చునంది కరుణ.

కాస్సేపు అరిచాక తమ పిల్లకోసం గోడ దూకడాన్కికూడ ప్రయత్నించాయట ఆ మేకలు. కరుణే దయతలచి మేకపిల్లకి బంధ విముక్తిగావించింది. దాంతో ఆ మేకలు మూడూ ఆనందంతో మేమే అనుకుంటూ దూరంగా వున్న గుంపును చేరుకున్నాయట.

ఈ ఉదంతాన్నే కరుణ, పిల్లలూ రకరకాలుగా చెప్పేరు. ఏమైతేనేం యింకొన్నాళ్ళవరకు ఏ మొక్కలూ పెంచకూడదనే నిర్ణయాని కొచ్చాం.

ఆ రాత్రి పడుకోబోయేముందు వర్ధని ప్రసక్తి మాటల్లోకి తెచ్చింది కరుణ. గర్భం చేసినవాడు మోసం చేశాడని తెల్సినా ఆ అమ్మాయి బాధపడ లేదుట. తనకు కలగబోయే సంతానాన్ని మాత్రం ఏ పరిస్థితుల్లోకూడ వదులుకోననీ, ఆ గర్భం పోగొట్టుకోడాన్కి వక్రమార్గాల్ని అనుసరించననీ ఖచ్చితంగా చెప్పేసింది. దాంతో వేరుండమని చెప్పేశారు తలిదండ్రులు. ప్రక్కవీధిలోనే గది తీసుకుని కుట్టుమిషన్ పెట్టుకుని కొత్త జీవితాన్ని ఆరంభించింది వర్ధని. అమాయకంగా కన్పించే పిల్ల ఎంత ఆరిందా అయిందో చూడండి" అంటూ చెప్పుకొచ్చింది కరుణ.

సంస్కారం, సాంప్రదాయం గల కుటుంబాల మధ్య అమాయకంగా జాజిలతలా పెరిగిన కరుణ వంటివారికది ఆశ్చర్యమే కావొచ్చు.

తప్పిదాన్ని క్షమించగలగడమే మానవత్వం.

కాలు జారడమన్న పదాన్ని అమాయక ఆడపిల్లల జీవితాలనే డిక్షనరీలలోంచి తీసేయాలి.

తప్పుచేసి, పరులకు దొరికిపోయి వారిచేత శిక్షింపబడ్డ మేకపిల్లను తిరిగి దక్కించుకుని తమలో కలుపుకున్నాయి మేకలు.

కానీ...తప్పు కాకపోయినా ప్రకృతినైజానికీ, సహజమైన కోర్కెకూ లొంగిన ఒక అబలను క్షమించలేకపోతోంది. నేటి నాగరిక సంస్కార మానవ వ్యవస్థ!

❋






ప్రక్క పేజీ చూడండి